## క్లుప్తంగా

### ప్రజలకు దసరా శుభాకాంక్షలు



పామర్రు: చెడు ఎంత దుర్మార్గమైనదైనా అంతిమ విజయం మంచికే జరుగుతుందని పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. పామర్రులో బుధవారం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలు అందరికీ, వైఎస్సార్ సీపీ నాయకులకు, కార్యకర్తలను దసరా పండుగ శుభాకాంక్షలను తెలిపారు.

### వాసవీ క్లబ్ పూర్వ అధ్యక్షులకు సన్మానం

పామర్రు: వాసవీ క్లబ్ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని క్లబ్ పూర్వ అధ్యక్షులను సన్మానించినట్లు వాసవీ క్లబ్ అధ్యక్షుడు ఘంటసాల త్రివిక్రమ సాయిరాం తెలిపారు. స్థానిక వాసవీ కన్యకా పరమేశ్వరీ కళ్యాణ మండపంలో వాసవీ క్లబ్, వాసవీ వనిత క్లబ్‌ల పూర్వ అధ్యక్షులను బుధవారం సన్మానించారు. కార్యక్రమంలో మానేపల్లి సత్యసాయి, మడిపల్లి రామకృష్ణ, దిల్లి గణేష్, ఊటుకూరి నాగ మల్లీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### ఫ్లెక్సీ తొలగింపు



సాక్షి ఎఫెక్ట్

గుడివాడ టౌన్ : స్థానిక నీలామహల్ రోడ్డులోని శ్రీ విజయదుర్గ అమ్మవారి దేవస్థానం కాలక్షేప మండపంలో ఏర్పాటు చేసిన నాయకుల ఫ్లెక్సీని తొలగించారు. దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు పురస్కరించుకుని కాలక్షేప మండపంలో అమ్మవారి విగ్రహాన్ని ఉంచి దాని వెనుక గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఆలయ పాలకవర్గ అధ్యక్షుడి ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం, ఫ్లెక్సీ ముందు ఉంచిన అమ్మవారి విగ్రహం భక్తులకు ఇబ్బందికరంగా మారిన విషయం 'సాక్షి'లో సెప్టెంబర్ 28వ తేదీన 'నాయకులారా తగునా ఇది' అనే శీర్షికతో కథనం ప్రచురించింది. దీనిపై స్పందించిన పాలకులు అమ్మవారి విగ్రహం వెనుక ఫ్లెక్సీని తొలగించారు.

### ఘనంగా బతుకమ్మ పండుగ



పామర్రు: తెలంగాణాలో ప్రసిద్ధి చెందిన బతుకమ్మ పండుగను పామర్రులో తొలిసారిగా బతుకమ్మ పండుగ వేడుకలు నిర్వహించారు. స్థానిక అంకమ్మ తల్లి ఆలయంలో మహిళల ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలను బుధవారం రాత్రి నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు వరదా అప్పారావు, సభ్యులు పాల్గొన్నారు.

### యాంత్రీకరణతో అధిక దిగుబడులు



ముదినేపల్లి రూరల్: వ్యవసాయంలో యాంత్రీకరణతో అధిక దిగుబడులు సాధించవచ్చని మండవల్లి సబ్ డివిజన్ ఏడీఏ జి.వెంకటమణి, ఎంపీడీఓ వై.రామకృష్ణ, వ్యవసాయాధికారి బి.వేణుమాధవ్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సబ్సిడీపై అందజేసిన వ్యవసాయ యంత్రపరికరాలు, డ్రోన్లను బుధవారం ప్రదర్శించారు. కార్యక్రమంలో వీరమల్లు నరసింహారావు, పోసిన పాండురంగారావు, చలసాని జగన్‌మోహనరావు పాల్గొన్నారు.

### 4న మండల సమావేశం

కలిదిండి(కైకలూరు): కలిదిండి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 4న ఉదయం 10 గంటలకు కలిదిండి మండల పరిషత్‌కార్యాలయంలో నిర్వహిస్తామని ఎంపీడీఓ ఆర్.ఫణీంద్ర తెలిపారు. ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించే సమావేశంలో మండలంలోని ఎంపీటీసీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు తప్పకహాజరు కావాలని కోరారు.

# మహిషాసురమర్దిని రమ్యకపర్దిని శైలసుతే..

**దేవీ శరన్నవరాత్రుల్లో భాగంగా జిల్లాలోని అధిక శాతం ఆలయాల్లోని అమ్మవార్లను బుధవారం మహిషామర్దినిగా అలకరించారు. పలు ఆలయాల్లో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఆయా ఆలయాలకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవార్లను దర్శించుకున్నారు.**



పామర్రులో మహిషాసురమర్దనిగా అంకమ్మతల్లి



గుడివాడలో కాళికాదేవిగా కన్యకాపరమేశ్వరి అమ్మవారు



మహిషాసురమర్దినిగా కొండలమ్మ



అల్లూరు గంగానమ్మ ఆలయంలో మహిషాసురమర్దినిగా..

పామర్రు: దసరా ఉత్సవాల్లో భాగంగా స్థానిక విజయవాడరోడ్డులోని కన్యకా పరమేశ్వరీ ఆలయంలోని అమ్మవారిని బుధవారం మహిషాసురమర్దినిగా అలంకరించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులచేత సామూహిక కుంకుమ పూజలను చేయించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొగ్గరపు జాలయ్య, ఎం రఘురాం, బి.సాయిబాబు, బి.శ్రీనివాసరావు, ఆలయ అర్చకులు ముత్తెవి మాధవ్ పాల్గొన్నారు. స్థానిక అంకమ్మతల్లి, పర్వతవర్ధనీదేవి ఆలయంలో అమ్మవార్లు మహిషాసురమర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ అధ్యక్ష ఉపాధ్యక్షులు వరదా అప్పారావు, కోటి పాండురంగారావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. స్థానిక సోమేశ్వరస్వామి ఆలయంలోని పార్వతీ అమ్మవారిని మహిషాపురమర్దినిగా అలంకరించామని ఆలయ మేనేజర్ జన్ను వెంకటేశ్వరరావు తెలిపారు.

**కాళికాదేవిగా అమ్మవారు**

గుడివాడ టౌన్: స్థానిక వాసవిచౌక్ లోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారిని శ్రీ కాళికాదేవిగా, శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానంలో శ్రీ ధైర్యలక్ష్మీదేవిగా, బంటుమిల్లి రోడ్డులోని శ్రీ భీమేశ్వర స్వామి దేవస్థానంలో, శ్రీ ప్రణవాశ్రమంలో శ్రీ మహా కాళికాదేవిగా, శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో రజత కవచ అలంకరణ, శ్రీ గౌరీశంకర స్వామి దేవస్థానంలో, నీలామహల్‌రోడ్డులోని శ్రీ విజయదుర్గ అమ్మవారి దేవస్థానంలో శ్రీ మహిషాసుర మర్దినిగా అమ్మవారిని అలంకరించి భక్తుల దర్శనానికి ఉంచారు.

**గుడ్లవల్లేరులో..**

గుడ్లవల్లేరు: దసరా నవరాత్రుల్లో భాగంగా మండలంలోని వేమవరం కొండలమ్మ తల్లి, అంగలూరు శ్రీ జ్ఞానసాయి మందిరంలో అమ్మవారు, కౌతవరం శ్రీ గంగా పార్వతీ సమేత గౌతమేశ్వరాలయంలో అమ్మవారు శ్రీ మహిషాసురమర్దినిగా బుధవారం దర్శనమిచ్చారు. అమ్మవార్లను భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు.

**విశేష పూజలు**

గుడ్లవల్లేరు: మండలంలోని వేమవరంలో కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో బుధవారం విశేష పూజలు నిర్వహించారు. దేవస్థాన ఈఓ ఆకుల కొండలరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్‌రావు, మాజీ సర్పంచ్ కొడాలి రామరాజు తదితరులు పాల్గొన్నారు.

**ముదినేపల్లిలో..**

ముదినేపల్లి రూరల్: దసరా ఉత్సవాల్లో భాగంగా బుధవారం అల్లూరు గంగానమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మహిషాసురమర్దినిగా అలంకరించారు. దేవపూడి విజయదుర్గాంబ, పెదకామనపూడి, చిన్నకామనపూడి మహాంకాళేశ్వరస్వామి, వడాలి ఆంజనేయస్వామి, పెయ్యేరు, బొమ్మినంపాడు కనకదుర్గమ్మ, నారాయణపురం అంకమ్మ ఆలయాల్లో అమ్మవారిని మహిషాసుర మర్దినిగా దర్శనమిచ్చారు.

### పార్వతీమాతా పాహిమాం..



కైకలూరు శ్యామలాంబ ఆలయంలో చండీ మహాయాగం



కొల్లేటికోట పెద్దింట్లమ్మకు పూజలు

కైకలూరు: కైకలూరు శ్యామలాంబ, కన్యకా పరమేశ్వరీ, లోకుమూడి దత్తాశ్రమంలో అమ్మవార్లు పార్వతీదేవీ అలంకరణలో బుధవారం దర్శనమిచ్చారు. ఆటపాక, గోనెపాడు గ్రామాల్లో కనకదుర్గమ్మ మహిషాసురమర్దిని దేవీగా నీరాజనాలు అందుకున్నారు. కైకలూరు శిరిడి సాయి మందిరంలో దశావతారాల్లో బాబావతారం ఆకట్టుకుంది. కొల్లేటికోట పెద్దింట్లమ్మ దేవస్థానంలో ఆటపాక గ్రామానికి చెందిన వేగేశ్న ప్రసాదరాజు, వెంకటలక్ష్మీ దంపతులు పూజలు చేశారు. కైకలూరు వీరబ్రహ్మేంద్రస్వామి గడిలో దసరా వేడుకల్లో వాడపల్లి ఫణికుమార్, మాధవి దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఈఓలు వీఎస్‌కే శేఖర్, కూచిపూడి శ్రీనివాసులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

**మండవల్లిలో..**

మండవల్లి: దసరా ఉత్సవాల్లో భాగంగా మండవల్లి శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారు బుధవారం మహిషాసురమర్దినిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

# జీఎస్టీ అమలుపై అవగాహన

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు పాత మండల ఆఫీస్ భవనంలో రేషన్ షాప్ వద్ద జీఎస్టీ సేవింగ్స్‌పై తగ్గిన ధరలపై వినియోగదారులకు బుధవారం అవగాహన కల్పించారు. ఏఎంసీ చైర్మన్ పొట్లూరి రవికుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు నాగేశ్వరరావు, సాయి, వల్లూరిపల్లి వెంకటేశ్వరావు ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

**జమీగొల్వేపల్లిలో..**

జమీగొల్వేపల్లి(పామర్రు): జీఎస్టీపై ప్రతిఒక్కరికీ అవగాహన ఉండాలని పామర్రు వ్యవసాయశాఖ ఏడీఏ స్వర్ణలత పేర్కొన్నారు. మండలంలోని జమీగొల్వేపల్లిలో అవగాహన ర్యాలీని బుధవారం నిర్వహించారు. ఏఓ శివ నాగరాణి, స్థానికులు పాల్గొన్నారు.

**కైకలూరులో..**

కైకలూరు: ఆత్మ నిర్భాణ్ భారత్ లక్ష్యాల సాధనలో భాగంగా వ్యవసాయ పనిముట్లపై జీఎస్టీ తగ్గింపుతో వ్యవసాయ రైతులకు ప్రయోజనం చేకూరుతోందని మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు చెప్పారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో వేమవరప్పాడు గ్రామంలో సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్‌పై ప్రచారం బుధవారం నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి ఆర్.దివ్య, సర్పంచ్ నున్న రాంబాబు పాల్గొన్నారు.

**మండవల్లిలో..**

మండవల్లి: సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అనే నినాదంతో బుధవారం పెరికెగూడెం సొసైటీలో రైతులకు అవగాహన కల్పించారు. డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ ఎం.సునీత, ఏడీఏ జి.వెంకటమణి, ఏఓ జి.శ్రీనివాసరావు, ఫిషరీస్ డెవలప్‌మెంట్ అధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# పండగ పూటా పస్తులే!

- కైకలూరు పంచాయతీ కార్మికులకు జీతాలు నిల్
- ఏడు నెలలుగా అవస్థలు

కైకలూరు: పండగ పూటా కూడా కైకలూరు మేజర్ పంచాయతీ కార్మికులు పస్తులతో పడుకుంటున్నారు. వీరికి ఏడు నెలలుగా జీతాలు చెల్లించడం లేదు. సర్పంచ్, పాలకవర్గ సభ్యుల మధ్య వివాదాలతో కోర్టుల కేసులు, సర్పంచ్ చెక్ పవర్ రద్దు, సస్పెన్షన్, ప్రత్యేక అధికారులను నియమించకపోవడం తదితర కారణాలతో కార్మికులకు జీతాలు అందడం లేదు. తాజాగా గతంలో ప్రత్యేకాధికారిగా పనిచేసిన ఎంపీడీఓ, కార్యదర్శి నిధుల దుర్వినియోగం చేశారంటూ జిల్లా అధికారులకు ఫిర్యాదులు అందాయి. జమా ఖర్చుల తేడాలతో ఇటీవల ఇక్కడ పని చేసిన ఏడుగురు కార్యదర్శులకు అధికారులు నోటీసులు పంపించారు.

**నెలకు రూ.13 లక్షలు జీతాలుగా చెల్లింపు**

కైకలూరు మేజర్ పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికులకుగా 24 మంది మహిళలు, 32 మంది పురుషులు, వాటర్ వర్క్స్‌లో 11 మంది, విద్యుత్ లైట్ల పనులకు నలుగురితతో పాటు చెత్త రిక్షా కార్మికులు 20 మంది పని చేస్తున్నారు. వీరందరికీ నెలకు రూ.13 లక్షలు జీతాలుగా చెల్లించాల్సి ఉంది.

**పంచాయతీకి రూ.5కోట్లు అప్పు**

కైకలూరు పంచాయతీలో 20 వార్డులు ఉన్నాయి. సుమారు 40వేల మంది జనాభా ఉంటారు. పంచాయతీ వార్షిక ఆదాయం రూ.2 కోట్లు ఉంటుంది. పంచాయతీలో వివిధ పనుల నిమిత్తం కాంట్రాక్టర్లకు, ఇతర పనులకు సుమారు రూ.5 కోట్లు చెల్లించాల్సి ఉంది. సర్పంచ్ చెక్ పవర్ రద్దు తర్వాత తాత్కాలిక సర్పంచ్‌గా ఒకరిని ఎన్నుకుని చెక్ పవర్ అందించారు. తిరిగి సర్పంచ్ కోర్టులో సవాల్ చేయడంతో తాత్కలిక సర్పంచ్‌కు చెక్ పవర్ రద్దయింది. దీంతో ప్రత్యేకాధికారిగా ఎవరినైన నియమిస్తేనే కార్మికుల జీతాలకు మార్గం సుగమం అవుతుంది.

**ఉన్నతాధికారులకు నివేదించాం**

పంచాయతీ నిర్వహణ కష్టతరంగా మారుతోంది. ప్రత్యేక అధికారిని నియమించాలని జిల్లా పంచాయతీ అధికారులకు నివేదించాం. పంచాయతీలో కార్మికులకు ఏడు నెలలు జీతాలు చెల్లించకపోవడం వాస్తవమే.

- వై.ప్రసాద్, పంచాయతీ ఈఓ, కైకలూరు

# డ్వాక్రా సంఘాలకు ముగ్గుల పోటీలు



గుడివాడ టౌన్ : గుడివాడ పురపాలక సంఘ పరిధిలో స్వచ్ఛోత్సవ్-2025 స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా డ్వాక్రా సంఘాల ఆర్పీలు, సంఘ సభ్యులకు బుధవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము విజేతలను అభినందించారు. మున్సిపల్ కమిషనర్ ఎస్.మనోహర్ పాల్గొన్నారు.

### పెడసనగల్లు-అయ్యంకి రహదారి పనులు ప్రారంభం



పెడసనగల్లు(మొవ్వ): మొవ్వ మండలం పెడసనగల్లు గ్రామానికి చెందిన నన్నపనేని వీరేంద్ర తన సొంత నిధులు రూ.10 లక్షలతో నిర్మించనున్న పెడసనగల్లు-అయ్యంకి రహదారి అభివృద్ధి పనులను బుధవారం ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వరరావు పాల్గొన్నారు.

### అగ్నిబాధిత కుటుంబానికి చేయూత



భట్లపెనుమర్రు(మొవ్వ): మొవ్వ మండలం భట్లపెనుమర్రులో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన చదువుల లక్ష్మి కుటుంబానికి బుధవారం మొవ్వ రెడ్ క్రాస్ సొసైటీ చేయూతనిచ్చింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ కొండేటి ఇందిర, తహసీల్దార్ కే మస్తాన్ హాజరై బాధిత కుటుంబానికి వంట, వర్షన సామగ్రి, కాస్మోటిక్స్, బక్కెట్, బియ్యం, నిత్యావసర వస్తువులు అందజేశారు. మండలశాఖ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బెల్లంకొండ వెంకటేశ్వరరావు, హనుమకుమార్, ఎస్‌కే రంగావలి, కే రామాంజనేయులు, పాగోలు రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా బీఎస్ఎన్ఎల్ ఆవిర్భావ దినోత్సవం

గుడివాడ టౌన్ : స్థానిక పోస్టాఫీస్ రోడ్‌లోని భారత్ సంచార్ నిగమన్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) కార్యాలయం ఎదుట ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు బుధవారం ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. బీఎస్ఎన్ఎల్ గుడివాడ డివిజన్ ఏజీఎం వి. అనిల్ కుమార్, ఎస్‌డీఈలు లక్ష్మి సుఖేసి, నాగేంద్ర, అత్యేశ్వరరావు, సతీష్, సోమన్నబాబు, కుమార్ పాల్గొన్నారు.

### 6, 7 తేదీల్లో సర్పంచ్‌లు, కార్యదర్శులకు శిక్షణ

కైకలూరు: సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు అనే అంశంపై ఈ నెల 6, 7 తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సర్పంచ్‌లు, కార్యదర్శులకు శిక్షణ తరగతులు స్థానిక మండల పరిషత్ సమావేశ హాల్లో నిర్వహిస్తామని ఎంపీడీఓ ఆర్.రాజబాబు తెలిపారు. కైకలూరు, కలిదిండి మండలాలకు సంబంధించి ఆయా తేదీల్లో శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు.

### కార్నియాల సేకరణ

గుడివాడ టౌన్ : కొనకళ్ల సీతయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్నియాలు సేకరించినట్లు ట్రస్ట్ చైర్మన్ కొనకళ్ల సీతయ్య బుధవారం తెలిపారు. స్థానిక నవోదయ బుక్ షాప్ యజమాని కంచర్ల శ్రీనివాస్ సతీమణి శివలీల మృతి అనంతరం కార్నియాలు(ఐబాల్స్) సేకరించి విజయవాడ ఎల్‌బీ ప్రసాద్ ఆస్పత్రికి తరలించినట్లు సీతయ్య పేర్కొన్నారు.

### అమ్మవారికి ఊంజల్ సేవ



గుడ్లవల్లేరు: మండలంలోని డోకిపర్రు భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో అమ్మవారికి బుధవారం ఊంజల్ సేవను నిర్వహించారు. మెయిల్ అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వెంకట కృష్ణారెడ్డి, సుధారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.